www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
సిరి
People's Voice వార్తపత్రిక
సోమవారం
06-07-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 176
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4

## 91 టీ స్టాల్స్‌ను పంపిణి చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట, జూన్ 5 (సిరిన్యూస్): సిద్దిపేట నియోజకవర్గం లో హోటల్స్ నడుపుతూ ఉపాధిపొందుతున్న వారికి మరింత ఊతం ఇచ్చేందుకు తన వంతు సహాయంగా సిద్దిపేట నియోజకవర్గంలో టీ స్టాల్స్ ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు పంపిణి చేశారు. నెక్ సంస్థ వారి సహకారంతో సిద్దిపేట నియోజకవర్గంలోని 5 మండలాలో టి స్టాల్ పంపిణి చేయడం సంతోషంగా ఉందన్నారు.

4










బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే మాణిక్యరావు



ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు



### సర్కారు దవాఖానలో...

# నవజాత శిశువు బలి!

**దాక్టర్ల నిర్లక్ష్యం..ఆక్సీజన్ సిలిండర్ కొరతతో పసికందు మృతి**

- జహీరాబాద్ ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న దుస్థితి
- ఆసుపత్రి వద్ద బాధిత కుటుంబీకుల నిరసన
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే మాణిక్యరావు

3

జహీరాబాద్, జూలై 5 (సిరిన్యూస్) : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రభుత్వాసుపత్రిలో నవాజాత శిశువు మృత్యువాత పడింది. డాక్టర్ల నిర్లక్ష్యం.. ఆక్సీజన్ కొరత మూలంగా అప్పుడు పుట్టిన పసికందుకు ఆయుష్షు తీరిపోయింది. వివరాల్లోకి వెళ్తే... వట్‌పల్లికి చెందిన సుదర్శన్ భార్య మనోహర కాన్పు కోసం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది. ఆ సమయంలో ఆసుపత్రిలో సకాలంలో వైద్యులు ఎవరూ అందుబాటులో లేరని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో ప్రసవ వేదన ఎక్కువ కావడంతో, విధుల్లో ఉన్న నర్సు, ఆయా కలిసే ఆమెకు డెలివరీ పూర్తి చేశారు. కాన్పు పూర్తయిన తర్వాత పుట్టిన నవజాత శిశువు ఆరోగ్య పరిస్థితి ఒక్కసారిగా విషమించింది. ఆ అత్యవసర సమయంలో పసికందుకు పెట్టడానికి ఆసుపత్రిలో కనీసం ఆక్సిజన్ సిలిండర్ కూడా అందుబాటులో లేదు. శ్వాస తీసుకోవడానికి ఆక్సిజన్ అందకపోవడంతో ఊపిరాడక ఆ పసికందు ప్రాణాలు విడిచింది.



## ట్రీ గార్డులతో ప్రమాదం ఆగేనా?

2

- సర్పంచ్ నిర్లక్ష్యంపై గ్రామస్తుల తీవ్ర ఆగ్రహం
- విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం వద్దని ప్రజల డిమాండ్
- ట్రీ గార్డులతో కాదు.. భవనం తొలగిస్తేనే భద్రత

### మతసామరస్యానికి ప్రతీక

## మంబాపూర్ ఆలీ అబ్బా జాతర





- మూడు రోజుల ఉత్సవాలకు సర్వం సిద్ధం
- హిందూ –ముస్లిం ఐక్యతకు చిరునామాగా నిలిచిన శతాబ్దాల సంప్రదాయం

2

గుమ్మడిదల, జూలై 5 (సిరి న్యూస్): గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఆలీ అబ్బా జాతరకు సర్వం సిద్ధమైంది. మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే ఈ జాతర కోసం గ్రామపంచాయతీ పాలకవర్గం, వంశపారంపర్య ధర్మకర్తలు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ప్రతి సంవత్సరం మొహర్రం సందర్భంగా నిర్వహించే ఈ జాతరలో హిందూ, ముస్లిం సోదరభావం ప్రతిబింబించడం విశేషం.

# మతసామరస్యానికి ప్రతీక మంబాపూర్ ఆలీ అబ్బా జాతర



- మూడు రోజుల ఉత్సవాలకు సర్వం సిద్ధం
- హిందూ–ముస్లిం ఐక్యతకు చిరునామాగా నిలిచిన శతాబ్దాల సంప్రదాయం

**గుమ్మడిదల, జూలై 5 (సిరి న్యూస్): గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఆలీ అబ్బా జాతరకు సర్వం సిద్ధమైంది. మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే ఈ జాతర కోసం గ్రామపంచాయతీ పాలకవర్గం, వంశపారంపర్య ధర్మకర్తలు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ప్రతి సంవత్సరం మొహర్రం సందర్భంగా నిర్వహించే ఈ జాతరలో హిందూ, ముస్లిం సోదరభావం ప్రతిబింబించడం విశేషం. గ్రామ పెద్దల కథనం ప్రకారం, వందల సంవత్సరాల క్రితం గ్రామ సమీపంలోని మంబా చెరువు తూములో వెండి పంజా లభించడంతో అప్పటి నుంచి ఆలీ అబ్బా జాతరను నిర్వహించే ఆనవాయితీ ప్రారంభమైంది. అప్పటి నుంచి ఈ సంప్రదాయం నిరాటంకంగా కొనసాగుతూ గ్రామ సంస్కృతిలో విడదీయరాని భాగంగా మారింది.**

### హిందువుల ఆధ్వర్యంలో జరిగే జాతర

పీర్ల పండుగలు ప్రధానంగా ముస్లిం సంప్రదాయంలో నిర్వహించబడుతున్నప్పటికీ, మంబాపూర్‌లో మాత్రం ఈ జాతరను గ్రామంలోని హిందూ కుటుంబాలే సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ప్రత్యేకతగా నిలిచింది. గ్రామంలోని ప్రతి ఇంటిని సున్నాలతో అలంకరించి, రంగులులు వేసి, కొత్త వస్త్రాలు ధరించిన గ్రామస్థులు ఉత్సవాల్లో పాల్గొంటారు. మొదటి రోజు రాత్రి ప్రతి ఇంటిలో ప్రతిష్ఠించిన పీర్లను గ్రామంలోని ప్రధాన పీరుకు సమర్పిస్తారు. అనంతరం పీరు (సవారి)ను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్తారు. రెండో రోజు జాతర ఉత్సవాలు వైభవంగా జరుగుతాయి. మూడో రోజు గ్రామ సమీపంలోని మంబా చెరువులో పీర్ల నిమజ్జనంతో జాతర ముగుస్తుంది.

### కులమతాలకు అతీతంగా పూజలు, సాంస్కృతిక వేడుకలు

మొహర్రం ఉత్సవాలు ముగిసిన అనంతరం పీర్లను ఆలీ అబ్బా సమీపంలోని మసీదులో ప్రతిష్ఠిస్తారు. అక్కడ ప్రతి రోజు కులమతాలకు అతీతంగా భక్తులు పూజలు నిర్వహించడం ఈ జాతర విశిష్టత. అలాగే పది రోజుల పాటు ప్రతి సాయంత్రం హిందూ, ముస్లిం యువకులు కలిసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ సామరస్య సందేశాన్ని చాటుతుంటారు. గ్రామంలో ముస్లింల కన్నా హిందువులే ఈ జాతర నిర్వహణలో అధికంగా పాల్గొనడం మంబాపూర్ ప్రత్యేకతగా నిలిచింది. మతాల మధ్య ఐక్యత, పరస్పర గౌరవానికి ఈ జాతర ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోంది.

### 7న సవారి... 8న జాతర... 9న నిమజ్జనం

జూలై 7వ తేదీన సవారి (పీరు) లేపే కార్యక్రమం, 8వ తేదీన ప్రధాన జాతర, 9వ తేదీన నిమజ్జన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు గుమ్మడిదల మండలంతో పాటు నర్సాపూర్, శివంపేట, కౌడిపల్లి, హత్నూర్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు, సందర్శకులు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. శతాబ్దాల చరిత్ర కలిగిన మంబాపూర్ ఆలీ అబ్బా జాతర కేవలం ఒక మతపరమైన ఉత్సవమే కాకుండా, మతం వేరు... మనసు ఒకటే అని హిందూ-ముస్లిం ఐక్యతకు చిరస్థాయిగా నిలిచిన అపూర్వ సంప్రదాయంగా కొనసాగుతోంది.



# ట్రీ గార్డులతో ప్రమాదం ఆగేనా?

- సర్పంచ్ నిర్లక్ష్యంపై గ్రామస్తుల తీవ్ర ఆగ్రహం
- విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం వద్దని ప్రజల డిమాండ్
- ట్రీ గార్డులతో కాదు.. భవనం తొలగిస్తేనే భద్రత

మునిపల్లి, జూలై 4 (సిరి న్యూస్): మునిపల్లి మండలం మొద్దుంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరి విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా మారినా, శాశ్వత పరిష్కారం చూపకుండా ట్రీ గార్డులతో తాత్కాలిక ఏర్పాట్లు చేయడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూల్చివేయాల్సిన ప్రమాదకర భవనాన్ని అలాగే ఉంచి ట్రీ గార్డులు ఏర్పాటు చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడుతున్నారు. ఈ సమస్యను గ్రామసభలో పలుమార్లు ప్రస్తావించి సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా, సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు చేపట్టేలా చేయడంలో సర్పంచ్ విఫలమయ్యారని గ్రామస్తుడు రసూల్ పటేల్ ఆరోపిస్తున్నారు. ఇప్పటికే భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి, గాలి, వర్షాలకు మరింత బలహీనపడుతుండటంతో యూ ఎప్పుడు కూలిపోతుందోనన్న భయం విద్యార్థుల తల్లిదండ్రులను వెంటాడుతోంది. ప్రతి రోజు విద్యార్థులు ఈ ప్రమాదకర భవనం సమీపంలోనే సంచరిస్తుండటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రీ గార్డులు ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదం ఆగదని, శిథిల భవనాన్ని వెంటనే కూల్చివేసి విద్యార్థుల భద్రతకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాదు, ముందస్తుగా చర్యలు తీసుకుని చిన్నారుల ప్రాణాలను కాపాడాలని వారు కోరుతున్నారు. కనీసం ఇప్పటికైనా జిల్లా అధికారులు, విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రమాదకర భవనాన్ని వెంటనే తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.






- జహీరాబాద్ ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న దుస్థితి
- ఆసుపత్రి వద్ద బాధిత కుటుంబీకుల నిరసన
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే మాణిక్యరావు

## సర్కారు దవాఖానలో...

# నవజాత శిశువు బలి!

### డాక్టర్ల నిర్లక్ష్యం..ఆక్సీజన్ సిలిండర్ కొరతతో పసికందు మృతి



**జహీరాబాద్, జూలై 5 (సిరిన్యూస్) :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రభుత్వాసుపత్రిలో నవాజాత శిశువు మృత్యువాత పడింది. డాక్టర్ల నిర్లక్ష్యం..ఆక్సీజన్ కొరత మూలంగా అప్పుడు పుట్టిన పసికందుకు ఆయుష్షు తీరిపోయింది. వివరాల్లోకి వెళ్తే... వట్‌పల్లికి చెందిన సుదర్శన్ భార్య మనోహర కాన్పు కోసం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది. ఆ సమయంలో ఆసుపత్రిలో సకాలంలో వైద్యులు ఎవరూ అందుబాటులో లేరని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో ప్రసవ వేదన ఎక్కువ కావడంతో, విధుల్లో ఉన్న నర్సు, ఆయా కలిసే ఆమెకు డెలివరీ పూర్తి చేశారు. కాన్పు పూర్తయిన తర్వాత పుట్టిన నవజాత శిశువు ఆరోగ్య పరిస్థితి ఒక్కసారిగా విషమించింది. ఆ అత్యవసర సమయంలో పసికందుకు పెట్టడానికి ఆసుపత్రిలో కనీసం ఆక్సిజన్ సిలిండర్ కూడా అందుబాటులో లేదు. శ్వాస తీసుకోవడానికి ఆక్సిజన్ అందకపోవడంతో ఊపిరాడక ఆ పసికందు ప్రాణాలు విడిచింది.



### ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత...

వైద్యులు, సిబ్బంది ఘోర నిర్లక్ష్యం వల్లే తమ బిడ్డ చనిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధితురాలి కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి ఎదుట భారీ ఆందోళనకు దిగారు. అత్యవసర సమయంలో ప్రాణాలు కాపాడే కనీస ఆక్సిజన్ సదుపాయం లేకపోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, బాధ్యులైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

### కఠిన చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే మాణిక్యరావు

జహీరాబాద్ ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల నవజాత శిశువు మృతి చెందిన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్యరావు సంఘటనా స్థలానికి వెళ్ళి విచారించారు. ఏరియా ఆసుపత్రిలో తగిన సిబ్బంది లేకపోవడం, ఒకే ఒక్క డాక్టర్, ఒక నర్సు మాత్రమే ఉన్నారని తెలిపారు. నిత్యం వందలాది మంది రోగులు ఆసుపత్రికి రోగులు వస్తే సరియైన వైద్య సేవలు అందడం లేదన్నారు. గతంలో కూడా తాను డాక్టర్లను, సిబ్బందిని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు సైతం విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదన్నారు. నెలకు 300 డెలివరీ కేసులు ఈ ఆసుపత్రిలో జరుగుతున్నా వైద్య సిబ్బంది లేకపోవడంతో నవజాత శిశువులు మృతి చెందుతున్నారని వాపోయారు. ఈ ఘటనకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నేత శివకుమార్ ఉన్నారు.





# 91 టీ స్టాల్స్‌ను పంపిణి చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట, జూన్ 5 (సిరిన్యూస్): సిద్దిపేట నియోజకవర్గం లో హోటల్స్ నడుపుతూ ఉపాధి పొందుతున్న వారికి మరింత ఊతం ఇచ్చేందుకు తన వంతు సహాయంగా సిద్దిపేట నియోజకవర్గంలో టీ స్టాల్స్ ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు పంపిణి చేశారు. నెక్ సంస్థ వారి సహకారంతో సిద్దిపేట నియోజకవర్గం లోని 5 మండలాలో టి స్టాల్ పంపిణి చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఒక్కో టి స్టాల్ రూ.80వేల విలువ గల స్టాల్ మొత్తం 91 మందికి అందజేసి మాట్లాడారు. మీ కష్టానికి నా వంతుగా తోడుగా, ఉడుతా భక్తిగా ఈ స్టాల్స్ అందిస్తున్నట్లు చెప్పారు. కొంతమంది బండి మీద మీరు హోటల్ పెట్టుకొని, కొంతమంది రోడ్డు మీద పెట్టుకొని ఉండే వాళ్లకు స్థాల్ ఉండాలనే ఉద్దేశ్యంతో స్టాల్ ఇస్తున్నట్లు చెప్పారు. కష్ట పడే వారికి చేయూత, ప్రోత్సాహం, నా సహకారం ఉంటుందన్నారు. టి స్టాల్ వ్యాపారమే కాదు, మీ కాళ్ల మీద మీరు నిలబడి మీ కుటుంబానికి జీవనదారమని చెప్పారు. కష్టపడి పని చేసే వారికి ఆత్మవిశ్వాసాన్ని పెంచే మార్గమని, నిజాయితీగా చేసే వ్యాపారం విజయానికి పునాది అవుతుందన్నారు. మీ వ్యాపారం మరింత వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. టి స్టాల్స్ తో పాటు గ్యాస్ సిలెండర్, స్టవ్, ఎల్ ఈ డి లైట్స్, ఫ్యాన్, 12 స్పూన్స్, 12 ప్లేట్స్, వాటర్ బాటిల్స్, 2కేజి హాట్ కేస్, 3కేజి డిక్ష, వాటర్ క్యాన్, చాకు, 2 గిన్నెలు ఇలా అవసరమైన సామాగ్రి అందజేశారు.

# యాప్ ద్వారా రైతులు యూరియా బుకింగ్ చేసుకోవాలి

## – జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్

సంగారెడ్డి, జూలై 5 (సిరి న్యూస్): జిల్లాలో రైతులకు యూరియా ఎరువులు పారదర్శకంగా, అవసరానికి అనుగుణంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ తెలిపారు. రైతులు తమ సమీప ఎరువుల విక్రయ కేంద్రంలో యూరియా లభ్యతను నిర్ధారించుకుని, యాప్ ద్వారా ముందుగానే బుకింగ్ చేసుకోవాలని సూచించారు.రైతులు పంట విస్తీర్ణాన్ని బట్టి శాస్త్రీయ పద్ధతిలో యూరియాను వినియోగించడం ద్వారా ఎరువుల సామర్థ్యం పెరగడంతో పాటు పంట దిగుబడులు కూడా మెరుగుపడతాయని తెలిపారు. వ్యవసాయ శాఖ సూచించిన విధంగా యూరియాను దశలవారీగా వినియోగించాలని రైతులకు సూచించారు.రెండు ఎకరాల వరకు ఉన్న రైతులు పంటకు అవసరమైన మొత్తం యూరియాను ఒకేసారి బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. రెండు ఎకరాలకు మించి ఐదు ఎకరాల వరకు ఉన్న రైతులు యూరియాను రెండు దఫాలుగా బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. ఐదు ఎకరాలకు పైగా సాగు చేస్తున్న రైతులు యూరియాను మూడు దఫాలుగా (40% : 30% : 30%) బుకింగ్ చేసుకుని అవసరమైన సమయంలో పొందాలని సూచించారు.అలాగే, ఒకసారి యూరియా బుక్ చేసిన తర్వాత 20 రోజుల వ్యవధి పూర్తయిన అనంతరం తదుపరి బుకింగ్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.జిల్లాలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని యూరియా బుకింగ్ యాప్ ద్వారా ముందస్తుగా బుకింగ్ చేసుకోవడం ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియాను పొందవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ తెలిపారు. రైతులకు అవసరమైన సాంకేతిక సహాయం కోసం సమీప వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారి లేదా ఎరువుల విక్రయ కేంద్రాలను సంప్రదించాలని సూచించారు.

# సదాశివపేట బైపాస్‌లో ఘోర రోడ్డు ప్రమాదం!

- వాహనాలపై దూసుకెళ్లిన కంటైనర్
- ఒకరు మృతి... ముగ్గురికి తీవ్ర గాయాలు
- సదాశివపేట బైపాస్‌పై ప్రమాదాలు నిత్యకృత్యం

**సదాశివపేట, జూలై 5 (సిరిన్యూస్):** సదాశివపేట పట్టణ పరిధిలోని జాతీయ రహదారి-65 బైపాస్‌పై ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ముగురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే...సంగారెడ్డి వైపు నుంచి జహీరాబాద్ దిశగా అతివేగంగా వెళ్తున్న కంటైనర్ లారీ అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న వాహనాలపైకి దూసుకెళ్ళడంతో ఘోర ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అదుపు తప్పిన కంటైనర్ లారీ కారు, ట్రాక్టర్, మూడు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టడంతో వాహనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. లారీ అతివేగం కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల పూర్తి కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు.

